https://trinetnews.com/

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

1 PM TO 4 PM


సంపుటి: 01 / సంచిక:32 / పేజీలు :02 / వేల:2/రూ / ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు / గురువారం, సెప్టెంబర్ 17,2026



## జీహెచ్ఎంసీలో తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు

## ప్రధాన కార్యాలయంలో తాగు నీటి

# కటకట




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17: మూడు ముక్కలైన జీహెచ్ఎంసీలో రోజుకో కుంభకోణం, పూటకో అక్రమం బయటపడుతూ, ఖజానాలోని నిధులు అక్రమార్కుల జేబుల్లోకి చేరుతున్నా పట్టించుకోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఉన్నతాధికారులు కనీసం తమ కోసం, తమ కింది స్థాయి సిబ్బంది కోసం స్వచ్ఛమైన తాగు నీటిని అందుబాటులోకి తీసుకురావాలన్నవిషయాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీకి జలమండలి నుంచి వాటర్ కనెక్షన్లు ఉన్నా, వాటిని తాగు నీటిగా వినియోగించే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. జీహెచ్ఎంసీలో ఆర్థిక సంక్షోభం తలెత్తకముందు, కరోనా విపత్కర పరిస్థితులకు ముందు ప్రతి విభాగం, ప్రతి అంతస్తులో మినరల్ వాటర్ను ఉన్నతాధికారులు, సిబ్బంది, సందర్శకులంటూ తారతమ్యం లేకుండా తాగు నీటిని అందుబాటులోకి ఉంచేవారు. కానీ ఇప్పుడు జీహెచ్ఎంసీలో తాగునీటి కటకట నెలకొనడంతో అధికారులు, సిబ్బంది దాహం దాహం అంటూ అల్లాడిపోతున్నారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ కొన్ని విభాగాలకు మినరల్ వాటర్ బబుల్స్ సప్లై అవుతుండగా, వాటికి ఆయా విభాగాల అధిపతులే బిల్లులు చెల్లించి తెప్పించుకుంటున్నట్లు సమాచారం. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం ఇంటింటి చెత్త సేకరణ, డంపింగ్ యార్డుకు తరలించడంతో పాటు చెత్తను సైంటిఫిక్గా ల్యాండీ ఫీల్ చేసేలా 14 ఏళ్ల క్రితం ఒప్పందం చేసుకున్న రాంకీ సంస్థ కొంతకాలం క్రితం రాంకీ సస్టైనబుల్ పేరిట ప్రతి అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లలో తాగు నీటిని అందుబాటులోకి తెచ్చింది. తొలుత బాగానే మినరల్ వాటర్గా గొంతు తడిపిన ఈ నీటిలో ప్రస్తుతం నాణ్యత పెద్దగా కనిపించకపోవడంతో పాటు రకరకాల వాసనలు వస్తుండడంతో ఆ నీటిని సేవించేందుకు సిబ్బంది భయపడుతున్నారు. ఇక, నాలుగో తరగతికి చెందిన ఉద్యోగులు మధ్యాహ్నం భోజనం తర్వాత గత్యంతరం లేక రాంకీ సస్టైనబుల్ వాటర్నే సేవిస్తూ రకరకాల ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కుంటున్నట్లు సమాచారం.

**కొందరికే పరిమితమైన మినరల్ వాటర్ సప్లై**

ట్యాంక్ బండ్ సమీపంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కొందరు అధికారులకే మినరల్ వాటర్ సప్లై



జరుగుతున్నదని సిబ్బంది ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రజలకు మౌలిక ఏర్పాట్ల ను అందించాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీపై ఉన్నా, ప్రధాన కార్యాలయంలో సందర్శ కులకు కనీసం తాగునీరు అందుబాటులో లేదు. బయటి నుంచి వివిధ రకాల పనుల మీదు ప్రధాన కార్యాలయానికి రాకపోకలు సాగిస్తున్న సందర్శకులకు దాహం వేస్తే వాటర్ బాటిల్ కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి నెలకొన్నది. రాంకీ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రతి అంతస్తు లో తాగునీటి యంత్రాలను ఏర్పాటు చేసినా, వాటిలో నుంచి వస్తున్న నీటిలో స్వచ్ఛత ఎంత, కనీసం పరిశుభ్రమైన నీరు సరఫరా అవుతుందా అనే విషయాన్ని కూడా పట్టిం చుకునే నాథుడే లేడు. ఈ క్రమంలో కొందరు అధికారుల ఛాంబర్లలో మాత్రమే చిన్న సైజు మినరల్ వాటర్ బాటిల్స్ దర్శనమిస్తున్నాయి. నగరవాసుల అవసరాలు, కనీసం ప్రధాన కార్యాలయానికి వచ్చే సందర్శకు లకు తాగునీరు వంటివి అందుబాటులోకి తెస్తూ, పేరుకు తగ్గట్టుగా మౌలిక వసతుల కల్పనలో పురోగమనం చెందాల్సిన జీహెచ్ఎంసీలో ఇష్టారాజ్య నిర్ణయాలు, తరుచూ బయటపడుతున్న అక్రమాలు, అవకతవ కలు, అధికారుల అక్రమార్జనలు వంటి విషయాలతో తిరోగమనం చెందుతున్నదనే వాదనలున్నాయి.



## రష్యా చమురు కొనవద్దని అమెరికా

# అల్టిమేటం

**తీవ్రంగా స్పందించిన భారత్..!**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు17

రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలకు డొనాల్డ్ ట్రంప్ సర్కారు హెచ్చరికలు చేసింది. రష్యాపై ఆధారపడటం తగ్గించుకోకపోతే అసాధారణమైన ఆర్థిక ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. రష్యా చమురును ఇతర దేశాలు కొనుగోలు చేయకుండా కొత్త ఆంక్షలతో కూడిన బిల్లును యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



## ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు.. పర్యావరణహిత వేడుకలపై

# ప్రశంసలు

బడా గణేశ్ ను దర్శించుకున్న హరీశ్, తలసాని, కాలేరు వెంకటేశ్

ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలన్న హరీశ్ రావు

నిమజ్జన ఘట్టంలో అప్రమత్తంగా ఉండాలని సూచన

02



## సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు పులిమే

# ప్రయత్నం జరుగుతోంది

- సెప్టెంబర్ 17 సందర్భంగా జెండా ఆవిష్కరించిన కవిత
- తెలంగాణ పోరాట స్ఫూర్తిని గుర్తుచేసిన తెలంగాణ రక్షణ సేన అధినేత్రి
- కాంగ్రెస్, బీజేపీలపై కవిత విమర్శలు
- విలీన చరిత్రను వక్రీకరిస్తున్నాయని ఆరోపణ
- మతాలకు అతీతంగా ప్రజలు పోరాడారని వెల్లడి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు17

తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరాచక శక్తులను గద్దె దించుతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని బంజారాహిల్స్లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ పౌరుషానికి, పోరాట పటిమకు, త్యాగాల చరిత్రకు నిదర్శనమన్నారు. అయితే ఈ చారిత్రక రోజును కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. 02

## కేసీఆర్, కుటుంబ ఆస్తులపై

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..

## తీవ్రంగా స్పందించిన కేటీఆర్

కేసీఆర్కు 1,000 ఎకరాల ఫామ్హౌస్ ఉందనడంపై కేటీఆర్ ఆగ్రహం

మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలేనని స్పష్టం

పుట్టుక నుంచి తమ ఆస్తులపై విచారణకు సిద్ధమని ప్రకటన

మీ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రేవంత్కు సవాల్

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు17

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్కు 1,000 ఎకరాల ఫామ్హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.



02

## 25 ఏండ్ల కింద ఇచ్చిన తోట ఆగయ్య భూమిని రేవంత్ రెడ్డి

# గుంజుకున్నడు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు17

రేవంత్ రెడ్డి ఎంత చిల్లర మాటలు మాట్లాడుతడంటే.. సిరిసిల్లలో 8000 ఎకరాలు కబ్జా అంటడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. టెస్కాబ్ మాజీ అధ్యక్షుడు కొండూరు రవీందర్ రావుకు పొద్దున్నే ఫోన్ చేశా.. ఏం అంకుల్ ఈయనేదో మాట్లాడుతున్నడు ఏం సంగతి అంటే.. ఆయన్న అన్నదేమంటే.. నేను 2014 తర్వాత ధరణి వచ్చాక ఒక్క గజం భూమి కూడా కొనలేదు, ఒకవేళ కొంటే ఏ శిక్షకంటే ఆ శిక్షకు సిద్ధం. నేనెక్కడ కొన్నా నాకేం సంబంధం.. ధరణి ఎక్కడిది. నేను ఆ భూములు కొనుడెక్కడి అని అన్నారు.మా జిల్లా పార్టీ ప్రెసిడెంట్ తోట ఆగయ్య మాజీ నక్సలైట్ ఒక బలహీన వర్గాల బిడ్డ. 1999లో ఆనాడు నక్సలైట్లలో పనిచేస్తూ అప్పటి ప్రభుత్వ పిలుపు మేరకు లొంగిపోయిండు. ఆ తర్వాత అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం పునరావాసం కింద ఆయనకు మూడున్నర ఎకరాల భూమి కేటాయించింది. మొన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం 25 ఏండ్ల కింద ఇచ్చిన భూమిని మొన్న గుంజుకున్నది. ఎందుకు గుంజుకున్నడు ఎవరికీ తెల్వదు.. బీఆర్ఎస్ నాయకుడు కావడమే ఆయన చేసిన తప్పు. కేసీఆర్కు మద్దతు పలుకుతూ గట్టిగా ఉద్యమం చేయడమే ఆయన చేసిన తప్పు.అట్లే భూపాలపల్లిలో కూడా ఏదో జరిగిందన్నడు.. మా మధుసూదనాచారికి కూడా ఇప్పుడే చెప్పిన.. 106 ఎకరాలేదో మేమిచ్చినమన్నడు. ఆ 106 ఎకరాల్లో ప్రొఫెసర్ జయశంకర్ పేరిట మేము ఆ రోజు అక్కడ భూమినిసుప్రీంకోర్టు దాకా పోయి కాపాడి ఎకో పార్క్ పెట్టినం. ఇష్టమొచ్చినట్టు అబద్దాలు చెప్తున్నడు. నిజంగానే సిరిసిల్లలో 8000 ఎకరాలన్నమాట నిజమే అయితే రేవంత్ రెడ్డి.. నేను అడుగుతున్నా ఏ సర్వే నంబర్, ఎవడు కబ్జా పెట్టిండు.. ఎవరు తప్పు చేసిండు.. సిరిసిల్లలోనే లిస్ట్ పెట్టు నేనొద్దంటలేనన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • ధార్మికత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం, సెప్టెంబర్ 17,2026

www.trinetnews.com

ఇదిగో trinet NEWS పత్రిక శైలిలో కుదించి, ఆకర్షణీయంగా తయారు చేసిన

# వార్తా కథనం

- భారత్‌లో 51వ డాప్లర్ వాతావరణ రాడార్ ప్రారంభం
- మిషన్ మౌసంతో వాతావరణ సన్నద్ధత మరింత బలోపేతం
- 2014లో 14 రాడార్లు.. ఇప్పుడు 51 --- మరో 40 ఏర్పాటుకు ప్రణాళిక

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

ఒడిశాలోని సంబల్‌పూర్‌లో భారతదేశపు 51వ అత్యాధునిక డాప్లర్ వాతావరణ రాడార్‌ను కేంద్ర భూ విజ్ఞాన శాస్త్రాల శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సంబల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఈ రాడార్ ద్వారా పశ్చిమ ఒడిశాతో పాటు దక్షిణ జార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఉత్తర ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్ పరిసర ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులను మరింత సమర్థంగా పర్యవేక్షించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు.2014లో దేశవ్యాప్తంగా కేవలం 14 డాప్లర్ వాతావరణ రాడార్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 51కు చేరిందని డా. జితేంద్ర సింగ్ వెల్లడించారు. 'మిషన్ మౌసం'లో భాగంగా మరో 40 రాడార్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని, దీంతో మొత్తం సంఖ్య సుమారు 81కు చేరనుందని తెలిపారు.ఉరుములు, మెరుపులు, భారీ వర్షాలు, తుఫానులు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులను ముందుగానే గుర్తించి ప్రజలకు సకాలంలో హెచ్చరికలు అందించడంలో ఈ రాడార్లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.స్థానిక స్థాయిలో మరింత ఖచ్చితమైన వాతావరణ అంచనాలను అందించేందుకు ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు, వర్షపాతం కొలిచే పరికరాలు, రేడియోసోండ్ స్టేషన్లు, మైక్రోవేవ్ రేడియోమీటర్లను కూడా విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఒడిశాలో బాలాసోర్, పూరీ, భువనేశ్వర్ ప్రాంతాల్లో మరిన్ని డాప్లర్ వాతావరణ రాడార్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. రాంచీ, కోల్‌కతా, జగదల్‌పూర్,



పాట్నా ప్రాంతాల్లో కూడా వాతావరణ పర్యవేక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.'నెబర్ ఫస్ట్', 'విశ్వ బంధు భారత్' స్ఫూర్తితో భారత వాతావరణ శాఖ 13 పొరుగు దేశాలకు వాతావరణ సమాచారం, తుఫానులు, ఆకస్మిక వరదల అంచనాలు, ముందస్తు హెచ్చరికల సేవలను అందిస్తున్నట్లు డా. జితేంద్ర సింగ్ వెల్లడించారు.సంబల్‌పూర్ రాడార్ ఏర్పాటుకు సహకరించిన ఒడిశా ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విపత్తు నిర్వహణ అనుభవంతో అనుసంధానించడం ద్వారా ఒడిశాను మరింత లి"వెదర్ రెడీ, క్లైమేట్ రెసిలియెంట్ స్టేట్"లిగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.కావాలంటే దీనికి మరింత పవర్‌ఫుల్ మెయిన్ హెడ్డింగ్ ం 3 చిన్న సబ్‌హెడ్డింగ్‌లు కూడా తయారు చేస్తాను.

## ఎన్నికల అఫిడవిట్ లో కల్వకుంట్ల ముఠా అడ్డంగా


# దొరికిపోయింది

### త్యాగాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్ల ఆస్తులను దోచుకుంది

### -రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

ఎన్నికల అఫిడవిట్ లో కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికిపోయిందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సున్నా ఎకరాల నుండి వేల కోట్ల విలువైన ఆస్తులకు ఎదిగిన భూ బకాసురుడు కేసీఆర్ అని మంత్రి విమర్శించారు. తనకు ఒక్క ఎకరం కూడా భూమి లేదని 2004 కరీంనగర్ లోక్ సభ ఎన్నికల అఫిడవిట్లో తెలిపిన కేసీఆర్ కు ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని మంత్రి ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాలు భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి కౌంటర్ ఇచ్చారు. గతంలో కేసీఆర్ ఎన్నికల అఫిడవిట్ ను ఎక్స్ లో షేర్ చేస్తూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తరువాత అధికారంలో ఉన్న పదేండ్లలో కేసీఆర్కు భూములు భారీగా పెరిగిన విషయం, స్వయంగా కేసీఆర్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ల ద్వారా



స్పష్టమవుతుందన్నారు.

**బొంకుతున్నా కేటీఆర్**


బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే కేసీఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని మంత్రి నిలదీశారు. ఇదంతా ప్రభుత్వ, పేదల, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం ద్వారానే కదా అని ప్రశ్నించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబంలక్షల కోట్ల ఆస్తులను అక్రమంగా సంపాదించుకుంటే డ్రామారావు (కేటీఆర్) మాత్రం




పుట్టుకతోనే కేసీఆర్కు వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల అఫిడవిట్లో తప్పులు రాసి మోసం చేసారా? లేక, ప్రజలకు అబద్దాలు చెప్తున్నారా అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిలదీశారు.

## ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు..

భాగ్యనగరం నడిబొడ్డున కొలువైన ప్రపంచ ప్రసిద్ధ ఖైరతాబాద్ పంచముఖ సంకట మహాగణపతిని బీజేపీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు దర్శించుకున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... చార్మినార్, గోల్కొండ కోటల మాదిరిగానే హైదరాబాద్ అంతర్జాతీయ బ్రాండ్ ఇమేజ్‌ను నలుదిశలా సగర్వంగా చాటడంలో ఖైరతాబాద్ వినాయకుడి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. కేవలం పరిమాణంలోనే కాక, భక్తుల నమ్మకంలోనూ ఇది 'బడియా గణేశ్'గా నిలిచిందని అభివర్ణించారు. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తులో పూర్తిగా మట్టితో రూపుదిద్దుకున్న పంచముఖ సంకట మహాగణపతిని ప్రతిష్ఠించి ఉత్సవ కమిటీ పర్యావరణ పరిరక్షణకు గొప్ప సందేశమిచ్చిందని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణానికి ముప్పు లేని మట్టి వినాయకులనే పూజించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.మరోవైపు ఉత్సవాలను ఎంత వైభవంగా నిర్వహిస్తున్నామో, నిమజ్జన ఘట్టంలోనూ అంతే అప్రమత్తత అవసరమని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పటాన్‌చెరు పరిధిలో నిమజ్జనం సమయంలో చోటుచేసుకున్న విషాదకర సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ముందస్తుగా ప్రభుత్వ యంత్రాంగం, ఉత్సవ సమితులు సమన్వయంతో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరుకున్నారు.



## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు..

# ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల
- మహబూబ్‌నగర్, వరంగల్ నియోజకవర్గాలకు ఎన్నికల ప్రక్రియ
- సెప్టెంబర్ 20 నుంచి నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- పాత ఓటర్లు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని స్పష్టం
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు17**

తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు.ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

మొదటిపేజీ తరువాయి

# రష్యా చమురు కొనవద్దని అమెరికా అల్టిమేటం

అమెరికన్ కాంగ్రెస్‌లో రిపబ్లికన్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంటల్ మాట్లాడుతూ.. 'భారత్, చైనాలకు మా సందేశం ఒక్కటే. మీ పద్ధతి మార్చుకోండి. మీకు కావాల్సిన చమురు, గ్యాస్‌ను వేరే దేశాల నుంచి కొనండి. బుజ్జగింపులు సరైన వ్యూహం కాదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కొత్త ఆంక్షల ద్వారా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలవైపు నెట్టి, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. "పుతిన్, మా దగ్గర నీ నంబర్ ఉంది. ఉక్రెయిన్.. మీరు ఒంటరి కాదు" అని ఆయన అన్నారు.'లిండ్సే ఓ గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ చట్టం, రష్యా అధికారులు, బ్యాంకులు, అలాగే రష్యా ఇంధనాన్ని ప్రపంచవ్యాప్తంగా రవాణా చేస్తున్న 'షాడో ఫ్లీట్' (రహస్య ట్యాంకర్ల వ్యవస్థ) పై కఠిన ఆంక్షలు విధిస్తుంది. ఈ చట్టం ప్రకారం.. రష్యా నుంచి అత్యధికంగా చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటున్న మొదటి ఐదు దేశాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి కట్టబెడుతుంది. ఈ జాబితాలో భారత్, చైనాలు ప్రధానంగా ఉన్నాయి.అయితే రష్యా గ్యాస్ ఎగుమతుల్లో 15 శాతం కంటే తక్కువ దిగుమతి చేసుకుంటూ వాటిని తగ్గించడానికి గణనీయమైన చర్యలు తీసుకున్న దేశాలకు మినహాయింపు ఇచ్చారు. ఈ బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో 262–159 ఓట్ల తేడాతో ఆమోదం లభించింది. ప్రస్తుతం ఇది అధ్యక్షుడు ట్రంప్ సంతకం కోసం వేచి ఉంది. అమెరికా హెచ్చరికలపై భారత ప్రభుత్వం తీవ్రంగా, స్పష్టంగా స్పందించింది. తమ దేశ ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ దేశాల నుంచి ఇంధన సరఫరాలను కొనసాగిస్తామని స్పష్టంచేసింది.అమెరికా తీసుకుంటున్న ఇలాంటి చర్యలు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తాయని తాము ముందుగానే వాషింగ్టన్‌ను హెచ్చరించినట్లు న్యూఢిల్లీ పేర్కొంది. ఈ బిల్లు ఆమోదాన్ని గమనించామని, దీనివల్ల ద్వైపాక్షిక సంబంధాలపై, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై పడే ప్రభావం గురించి గత కొన్ని నెలలుగా అమెరికన్ అధికారులతో జరిగిన చర్చల్లో చాలా స్పష్టంగా వివరించామని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కూడా ఆ ప్రకటనలో ప్రభుత్వం స్పష్టంచేసింది.దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక సంస్థలతో కలిసి ఈ చట్టంవల్ల కలిగే పరిణామాలను ఎదుర్కొంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. తమ భారీ జనాభా, ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సురక్షితమైన, సరసమైన, నమ్మకమైన ఇంధన సరఫరాలు అత్యవసరమని భారత్ తన వైఖరిని తెలియజేసింది.

మొదటిపేజీ తరువాయి

# ప్రయత్నం జరుగుతోంది

తెలంగాణ విలీనానికి స్టేట్ కాంగ్రెస్ పోరాటమే కారణమని సీఎం చెబుతున్నారని, అది వాస్తవం కాదని కవిత అన్నారు. సంస్థానాల్లో పోరాటం చేయడం తమ విధానం కాదని అప్పట్లో మహాత్మా గాంధీ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. నిజాం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన 10 లక్షల ఎకరాల భూమిని భారత యూనియన్‌లో విలీనం తర్వాత కాంగ్రెస్ తిరిగి జమీందార్లకు అప్పగించిందని ఆరోపించారు.బీజేపీ తీరుపైనా కవిత మండిపడ్డారు. ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా ఆనాటి చరిత్రకు మతం రంగు పులిమేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆ పోరాటం జరిగిన సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉనికిలోనే లేవని అన్నారు.జాగీర్దార్లు, జమీందార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా మతాలకు అతీతంగా ప్రజలే స్వచ్ఛందంగా పోరాటం చేశారని కవిత తెలిపారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి వారు సైకిళ్లపై తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు.కాళోజీ, దాశరథి, షోయాబుల్లాఖాన్, మగ్దూం మొయినుద్దీన్ వంటి కవులు, రచయితలు తమ రచనలతో ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారని చెప్పారు. వారి స్ఫూర్తితో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వారు పోరాటంలో ముందుకు వచ్చారని పేర్కొన్నారు.అదే స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన కూడా కులమతాలకు అతీతంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని కవిత అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం పలికే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# కేసీఆర్, కుటుంబ ఆస్తులపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..

కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు.కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.

# కేసీఆర్ చిత్రపటానికి ముఖ్రా(కె) గ్రామస్థుల పాలాభిషేకం

**ఆదిలాబాద్ : ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు17**

ఆదిలాబాద్ జిల్లా ముఖ్రా (కె) ( వీబఎస్త్రతీఖు ఱఅశ్రీశ్రీఖుస్త్రవతీం ) గ్రామస్థులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ( ఖజ= ) చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతాభావం తెలిపారు. గిరిజన, ఆదివాసీల గూడాలను పంచాయతీలుగా చేసి, 10శాతం రిజర్వేషన్ ( =వంవతీజుఖఅశీఅం ) కల్పించిన కేసీఆర్ గిరిజన ఆత్మబంధువని కొనియాడారు. ఈ సందర్భంగా గురువారం ఎడ్లబండిపై కేసీఆర్ చిత్రపటం పెట్టి, భజనలు చేస్తూ ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేశారు.స్వతంత్ర భారతంలో ఏ నాయకుడు కూడా చేయని విధంగా తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చి స్వయంపాలన అందించారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ఆదివాసీల సంక్షేమానికి రూ. 37 వేల కోట్లు ఖర్చు చేశారని, లక్షలాది మందికి పోడు పట్టాలు అందించారని గుర్తుచేశారు.

edited, Printed, Published and Owned by: Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136